01 page 26_01 page 26.qxd 10/25/2026 10:37 PM Page 1




కర్నూలు | నంద్యాల

వార్త

26 అక్టోబర్ 2026 సోమవారం పేజీలు 4


# కూటమిలో.. కుంపట్లు..!

- సీట్ల పంపకంలో పేచీలు
- అధికారిక అభ్యర్థులకు రెబల్స్ బెడద..
- క్రాస్ ఓటింగ్‌పై ఆందోళన

**కర్నూలు, ప్రభాతవార్త :**

**స్థానిక సంస్థల ఎన్నికలు రసవత్తరంగా ఉన్నాయి. ప్రధానంగా కూటమి పార్టీలలో అసంతృప్తులు.. రెబల్స్ రెచ్చిపోతున్నారు. ప్రత్యర్థిని ఎదురుకోవాలా.. సొంత కూటమిలోని అభ్యర్థులను బుజ్జగించాలా.. తెలియని పరిస్థితిలో కూటమి పార్టీలు ఉన్నాయి. ఆదోని మున్సిపల్ చైర్మన్ రెబల్ నామినేషన్.. జనసేన జిల్లా నాయకుడు చింతా మోహన్ బహిరంగంగా అసంతృప్తి వ్యక్తపరచడం అసంతృప్తుల జాబితాలో ప్రధానాంశాలు. కానీ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఇదే పరిస్థితి... కర్నూలు మేయర్ మొదలుకొని.. మునిసిపల్ చైర్మన్ లు.. జడ్పీ చైర్మన్ నుండి వార్డు మెంబర్ వరకు అసంతృప్తులు ఉన్నారు. దీంతో కూటమి పరిస్థితి అయోమయంలో ఉంది. ఈ అయోమయం క్రాస్ ఓటింగ్ కు దారితీస్తుందా.. అనే అనుమానాలు పోలింగ్ రోజుకు సమసిపోతాయా లేక క్రాస్ ఓటింగ్ కు దారితీస్తాయా వేచి చూడాల్సిందే...**

• వివరాలు 2లో

స్థానిక సంస్థల ఎన్నికలు కూటమి పార్టీల మధ్య అంతర్గత విభేదాలను రాజేశాయి. మున్సిపల్, జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో సీట్ల పంపకాలు ఆశించిన స్థాయిలో జరగకపోవడంతో కర్నూలు జిల్లాలో టీడీపీ, జనసేన శ్రేణుల మధ్య అసంతృప్తి నెలకొంది. మరోవైపు టికెట్లు ఆశించి భంగపడిన నాయకులు రెబల్స్‌గా బరిలోకి దిగడంతో అధికారిక అభ్యర్థులకు కొత్త చిక్కులు ఎదురవుతున్నాయి. పైకి కూటమి ఐక్యత కనిపిస్తున్నా.. క్షేత్రస్థాయిలో మాత్రం సీట్ల లెక్కలు, వ్యక్తిగత రాజకీయాలు, ఆధిపత్య పోరు ఎన్నికల సమీకరణాలను ప్రభావితం చేస్తున్నాయి.

ఆదోని మున్సిపాలిటీలో సీట్ల కేటాయింపు వ్యవహారం కూటమిలో విభేదాలకు కారణమైంది. చైర్మన్ పదవిని ఆశించిన నాయకులకు ప్రాధాన్యం దక్కలేదన్న అసంతృప్తి కూటమి శ్రేణుల్లో వ్యక్తమవుతోంది. రెండు పార్టీల కార్యకర్తల మధ్య సమన్వయం లోపించింది. పరేవసానంగా కూటమి నుంచి రెబల్ అభ్యర్థి బరిలో దిగారు ప్రస్తుతం వైసీపీ టిడిపి మధ్య కాక వైసిపి రెబల్ అభ్యర్థి మధ్యనే పోటీ జరుగుతుందని చర్చ జరుగుతుంది. జనసేనకు కేటాయించిన స్థానాలు, అభ్యర్థుల ఎంపికపై అసంతృప్తి కొనసాగితే ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయావకాశాలపై ప్రభావం పడే అవకాశం ఉందని రాజకీయ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

కర్నూలు నగరపాలక సంస్థ ఎన్నికల్లో రెబల్స్, స్వతంత్ర అభ్యర్థుల నామినేషన్లు ప్రధాన చర్చనీయాంశంగా మారాయి. మున్సిపల్ కమిషనర్ వెల్లడించిన వివరాల ప్రకారం మొత్తం 597 నామినేషన్లు దాఖలు కాగా, 126 మంది స్వతంత్ర అభ్యర్థులుగా నామినేషన్లు వేశారు. వీరిలో వివిధ పార్టీల నుంచి టికెట్లు ఆశించి అవకాశం దక్కని వారు కూడా ఉన్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది. కూటమి తరఫున టీడీపీ 175, జనసేన 24, బీజేపీ 23 స్థానాల్లో నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం. ఈ నేపథ్యంలో రెబల్స్‌ను బుజ్జగించి నామినేషన్లు ఉపసంహరింప జేయడం నాయకత్వా నికి కీలకంగా మారింది. ఇప్పటికే ఒక వార్డులో కూటమి అభ్యర్థి కురువ చంద్రశేఖర్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు సమాచారం. ఇతర వార్డుల్లోనూ రెబల్స్ పోటీలో కొనసాగితే అధికారిక అభ్యర్థుల ఓట్లకు గండిపడే ప్రమాదం ఉంది. స్థానికంగా అసంతృప్తితో ఉన్న నాయకులు, కార్యకర్తలు సహకరించకపోవడం లేదా ప్రత్యర్థులకు పరోక్షంగా మద్దతు ఇవ్వడం వంటి పరిణామాలు ఎదురైతే క్రాస్ ఓటింగ్‌కు కూడా అవకాశం ఉంటుందన్న ఆందోళన వ్యక్తమవుతోంది.

కృష్ణగిరి మండలంలో నామినేషన్ దాఖలు చేసేందుకు వచ్చిన వైఎస్సార్సీపీ అభ్యర్థిని అడ్డుకుని, నామినేషన్ పత్రాలను లాక్కోవడంతో ఎన్నికల వాతావరణంలో ఉద్రిక్తతలకు దారితీసింది. దేవనకొండ మండలంలోనూ చివరి రోజు పోటాపోటీగా నామినేషన్లు దాఖలయ్యాయి. అక్కడ టీడీపీ, వైఎస్సార్సీపీ చెరో 24 నామినేషన్లు దాఖలు చేసినట్లు సమాచారం. ఈ పరిణామాలు జిల్లాలో

## ఎన్నికల విధివిధానాలపై..

# పూర్తి అవగాహనతో.. విధులు నిర్వర్తించాలి

**- పోలింగ్ ప్రక్రియను నిష్పక్షపాతంగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్**

**నందికొట్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల విధివిధానాలపై పూర్తి అవగాహనతో నిబంధనలు పాటిస్తూ పోలింగ్ ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికల పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారుల శిక్షణ కార్యక్రమాన్ని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల విధుల నిర్వహణ, నిభంధనల అమలు, పోలింగ్ కేంద్రాల్లో తీసుకోవలసిన జాగ్రత్తలపై అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు, సహాయ పోలింగ్ అధికారుల పాత్ర అత్యంత కీలకమని కలెక్టర్ పేర్కొన్నారు. శిక్షణలో వివరించిన ఎన్నికల విధివిదానాలను క్షణ్ణంగా అర్థం చేసుకొని తమకు కేటాయించిన భాధ్యతలను సమన్వయంతో నిర్వర్థించాలని సూచించారు. పోలింగ్ ముందు, పోలింగ్ సమయంలో పోలింగ్ ముగిసిన అనంతరం చేపట్టాల్సిన విధులపై స్పష్టమైన అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజున నిర్ణీత సమయానికి ప్రక్రియ ప్రారంభమయ్యేలా ముందస్తు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఓటరు గుర్తింపు, ఓటరు జాబితా పరిశీలన ఓటు హక్కు వినియోగానికి సంభంధించిన ప్రతి అంశాన్ని ఎన్నికల నిభంధనల ప్రకారం నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. అర్హులైన ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా సహకరించాలని ఓటింగ్ గోపత్యకు భంగం కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో అనధికార వ్యక్తుల జోక్యానికి అవకాశం కల్పించరాదని, ఓటర్ల అందరితో సమానంగా వ్యవహరిస్తూ నిష్పక్షపాతంగా విధులు నిర్వర్థించాలని తెలిపారు. పోలింగ్ సమయంలో ఏవైన సమస్యలు తలెత్తితే వెంటనే సంభంధిత రిటరి న్నింగ్ అధికారి, సహాయ రిటర్నింగ్ అధికారి లేదా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను క్షేత్రస్థాయిలో అమలు చేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.



## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు

# పకడ్బంధి ఏర్పాట్లు చేయాలి

**- స్ట్రాంగ్ రూమ్‌లు, డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కౌటింగ్ కేంద్రాల్లో జాగ్రత్తలు తీసుకోవాలి**



**నందికొట్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:** మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు సంభంధించి స్ట్రాంగ్ రూమ్‌లు, ఎన్నికల సామాగ్రి పంపిణి కేంద్రాలు, రిసెప్షన్ కేంద్రాలు, కౌటింగ్ హాళ్ళలో అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బంధిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా సంభంధిత అధికారులను ఆదేశించారు. ఆదివారం పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మున్సిపల్ ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్, రిసెప్షన్ సెంటర్. కౌటింగ్ హాళ్ళను కలెక్టర్ పరిశీలించారు. ఈ సంధర్భంగా ఎన్నికల నిర్వహణకు చేపట్టిన ఏర్పాట్లను సమీక్షించి కేంద్రాల్లో మౌలిక మౌలిక సదుపాయాలు, భధ్రత, సిబ్బంది విధుల నిర్వహణకు సంభంధించి అధికారులకు పలు సూచనలు చేశారు. స్ట్రాంగ్ రూముల వద్ద పటిష్టమైన భధ్రతా ఏర్పాటు కల్పించాలని, ఎన్నికల సామాగ్రి భధ్రపరిచే గదుల్లోకి అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా చర్యలు తీసుకోవాలని, భధ్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించాలని సంభంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు అవసరమైన ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలని, కౌంటింగ్ హాళ్ళలో తగిన స్థలం, సిబ్బందికి అవసరమైన సదుపాయాలు, విధ్యుత్, వెలుతురు భధ్రతా ఏర్పాట్లను పరిశీలించాలని, లెక్కింపు సమయంలో ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూ ప్రక్రియ పారదర్శకంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.

# పోలీసుల.. 10కే రన్..!

- : పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు
- : జెండా ఊపి రన్‌ను ప్రారంభించిన అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా
- : పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వం, ఆరోగ్యంపై అవగాహన

**కర్నూలు, అక్టోబర్ 25, ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా ఆదివారం కర్నూలులో 10కే రన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమాన్ని అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా జెండా ఊపి ప్రారంభించారు. కర్నూలు జిల్లా పోలీసు శిక్షణ కేంద్రం నుంచి ప్రారంభమైన 10కే రన్ రాగమయూరి టెంపుల్, కరెంట్ ఆఫీస్ మీదుగా సాగి తిరిగి పోలీసు శిక్షణ కేంద్రానికి చేరుకుంది. పోలీసు అమరవీరుల త్యాగాలను స్మరించుకోవడంతో పాటు పోలీసు సిబ్బందిలో శారీరక దృఢత్వాన్ని పెంపొందించడం, ఆరోగ్యంపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అదనపు ఎస్పీ హుస్సేన్ పీరా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణమోహన్, డీటీసీ డీఎస్పీ దుర్గాప్రసాద్, సీఐలు లక్ష్మయ్య, వెంకట కృష్ణారెడ్డి, ఆర్ఐ నారాయణ, పోలీస్ వెల్ఫేర్ హాస్పిటల్ వైద్యురాలు డాక్టర్ స్రవంతి, ఆర్ఎస్ఐలు, ట్రైనీ పోలీసులు, ఇతర పోలీసు సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ప్రశాంతంగా ముగిసిన..
## దేవరగట్టు బన్నీ ఉత్సవాలు..!



**హొళగుంద, అక్టోబరు 25, ప్రభాతవార్త;** రాష్ట్రంలో ఎంతో ప్రసిద్ధిగాంచిన దేవరగట్టు శ్రీ మాళ మల్లేశ్వరస్వామి బన్నీ ఉత్సవాలు ఈనెల 15వ తేదీన కంకణధారణ కార్యక్రమంతో ప్రారంభమై అంగరంగ వైభవంగా 25వ తేదీతో ప్రశాంతంగా ముగిసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ వీర నాగప్ప, వైస్ చైర్మన్ లోక్యనాయక్ ఆదివారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ మాల మల్లేశ్వరస్వాములు నెరణికి గ్రామానికి చేరడంతో బన్నీ ఉత్సవాలు ముగిశాయి. నెరణికి గ్రామంలో మాల మల్లేశ్వరస్వాముల ఉత్సవమూర్తులకు గ్రామస్తులు భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనసాగుతున్న.. వలసల పరంపరం..!

**- ఖాళీ అవుతున్న గ్రామాలు..**

**దేవనకొండ, అక్టోబరు 25, ప్రభాతవార్త:** దసరా పండగ పూర్తి కావడంతో మండలంలోని వ్యవసాయ కూలీలు, రైతులు తట్టాబుట్టా సర్దుకుని పనుల కోసం పట్టణాలకు వలస వెళ్తున్నారు. ఆదివారం మండలంలోని ఆయా గ్రామాల వ్యవసాయ కూలీలు బొలెరో వాహనంలో బెంగళూరు, హైదరాబాద్ వంటి పట్టణాలకు వలస వెళ్లారు. ఈ ఏడాది వర్షాలు లేకపోవడంతో పంటలు పండక, చేసేందుకు స్థానికంగా పనులు లేకపోవడంతో పస్తులు ఉండలేక వలసలు వెళ్తున్నామని కూలీలు వాపోయారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి స్థానికంగా పనులు కల్పిస్తే తాము ఇక్కడే పనులు చేసుకుంటామని వ్యవసాయ కూలీలు తెలిపారు. ఇప్పటికే మండలంలో చాలా గ్రామాల్లో కూలీలు వలసలు



# ఉప్పొంగిన.. వేదావతి నది..

**- స్తంభించిన రాకపోకలు**

**హాలహర్వి, అక్టోబరు 25, ప్రభాతవార్త;** గత రెండు రోజులుగా కురిసిన భారీ వర్షాలకు వేదావతి నది ఉప్పొంగిన పోయింది. దీంతో గూళ్యం కర్ణాటక రాష్ట్రాలు గ్రామాలకు రాకపోకలు స్తంభించిపోయాయి. కర్ణాటక ఎగువ ప్రాంతాల్లో భారీ వర్షాలు కురవడంతో వేదావతి నదికి భారీగా వరదనీరు వచ్చాయి. గూళ్యం గ్రామం నుంచి కర్ణాటక బసరకోడు, మోకా, బళ్లారి తదితర ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోవడంతో ఇరు రాష్ట్రాల ప్రజలు పుట్టి ప్రయాణం చేస్తున్నారు.



# క్యూలైన్లు, అన్నప్రసాదవితరణ, లడ్డూ కౌంటర్ల పరిశీలన.

**శ్రీశైలం ప్రాజెక్టు అక్టోబర్ 25 ,ప్రభాతవార్త :** శ్రీశైల దేవస్థానం ధర్మకర్తల మండలి అధ్యక్షులు పోతు గుంట రమేష్ నాయుడు ఆదివారం నాడు క్యూలైన్లు, అన్నప్రసాదవితరణ భవనం మరియు లడ్డు ప్రసాద విక్రయకేంద్రాలను పరిశీలించారు. ముందుగా దర్శనం క్యూలైన్లు, కంపార్టుమెంట్లను క్షుణ్ణంగా పరిశీలించి కంపార్టుమెంట్లలో అవసరమైన ఫ్లోరింగు మరమ్మత్తులు చేయాలని అన్నారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు పలువురు భక్తులతో నేరుగా మాట్లాడి దేవస్థానం కల్పిస్తున్న సౌకర్యాలను గురించి భక్తుల అభిప్రాయాలను తెలుసుకున్నారు. ముఖ్యంగా దర్శనము ఏర్పాట్లు, మంచినీటి సరఫరా, ప్రసాద వితరణ , పారిశుధ్యనిర్వహణ గురించి భక్తులతో సంభాషించారు. రద్దీ సమయంలో ఎక్కడెక్కడ భక్తులు ఇబ్బందులు పడుతారో ఆ ప్రాంతాలను పరిశీలించి అక్కడ తగు ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు. క్యూ లైన్లలో ఎటువంటి తొక్కిసలాట జరుగకుండా తగు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. సంబంధిత సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులతో మాట్లాడుతూ దర్శనం క్యూలైన్లను నిర్వహిస్తుండాలన్నారు. అధికారులు పరస్పర సమన్వయముతో విధులు నిర్వర్తించాలన్నారు. భక్తులకు ఇబ్బందులు కలుగకుండా ఉండేందుకు క్యూ లైన్లలో నిరంతరం మంచినీరు, అల్పాహార్ర అందిస్తుండాలని అధికారుకు సూచించారు. దర్శనము వేళలు, దర్శనాలకు పట్టే సమయం మొదలైన అంశాలను నిరంతరం ఆలయ ప్రసార వ్యవస్థ ద్వారా ప్రసారం చేస్తుండాలన్నారు. క్యూకాంప్లెక్సు లోని శౌచాలయాల శుచీశుభ్రతలపట్ల ప్రత్యేక శ్రద్ధ కనబర్చాలన్నారు. ఎప్పటికప్పుడు శౌచాలయాలు శుభ్రపరిచేవిధంగా అధికారులు ప్రత్యేక పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం దేవస్థాన



అన్నప్రసాద వితరణ భవనాన్ని పరిశీలించి భక్తులతో అన్నప్రసాదవితరణ గురించి అడిగి తెలుసుకున్నారు. కార్తికమాసంలో వచ్చే భక్తులరద్దీకనుగుణంగా అన్నప్రసాద వితరణ ఉండాలని అధికారులకు సూచించారు. అనంతరం లడ్డుప్రసాదాల విక్రయకేంద్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా వారు లడ్డు ప్రసాద విక్రయకేంద్రాలలో స్టాకు నమోదును పరిశీలించారు. లడ్డు ప్రసాద టికెట్టు జారీ విధానాన్ని కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా ధర్మకర్తల మండలి అధ్యక్షులు మాట్లాడుతూ లడ్డు మరియు పులిహోర ప్రసాదాల తయారీలో విధిగా ఎప్పటికప్పుడు శుచీశుభ్రతలను పాటిస్తుండాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రసాదాలలో ఏ మాత్రం నాణ్యత తగ్గకుండా వుండేవిధంగా తయారీ ఉండాలన్నారు. అలాగే భక్తులు కోరినన్ని లడ్డుప్రసాదాలు ఇచ్చేందుకు ఎప్పటికప్పుడు అవసరమైన మేరకు లడ్డు ప్రసాదాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ముఖ్యంగా శని, ఆది, సోమవారాలు, ప్రభుత్వపు సెలవురోజులు, పర్వదినాలలో భక్తులరద్దీ ఎక్కువగా ఉంటుందన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అవసరమైన మేరకు ప్రసాదాల తయారీ ఉండాలన్నారు. భక్తులరద్దీకనుగుణంగా అదనంగా మూడు లడ్డు కౌంటర్లను ఏర్పాటు చేయాలని, మహిళలకు ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయాలని అధికారులను అదేశించారు. ప్రసాదాల విక్రయకేంద్రాల క్యూలైన్లలో భక్తులు అధిక సమయం వేచి ఉండకుండా త్వరితగతిగా ప్రసాదాలను అందజేసేందుకు అవసరమైన చర్యలు చేపట్టాలని సిబ్బందికి సూచించారు. అదేవిధంగా సిబ్బంది భక్తులతో మర్యాదగా మెలగాలన్నారు. టికెట్ల జారీకి సంబంధించి ముందస్తు ప్రణాళికతో తగు చర్యలు చేపట్టాలని ఐ.టి. విభాగాన్ని ఆదేశించారు. ఈ పరిశీలనలో సహాయ కార్యనిర్వహణాధికారులు బి. మల్లికార్జునరెడ్డి, యం. హరియానాయక్, పర్యవేక్షకులు టి. హిమబిందు, అసిస్టెంట్ ఇంజనీరు సీతారమేష్, సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.



# ఉమ్మడిలో త్యాగం.. ప్రత్యేక జిల్లాలోనైనా ఫలించేనా..

: స్వర్గీయ నాగిరెడ్డి మాట కాదనలేక నాడు పీపీకి త్యాగం..
: పార్టీ కోసం తండ్రి పినతండ్రిని పోగొట్టుకున్న శ్రీకాంత్ రెడ్డి ..
; నాడు తండ్రి 1985 నుండి టిడిపిలోనే
: తండ్రి మరణం తరం నేటికీ టిడిపిలోనే శ్రీకాంత్ రెడ్డి జెడ్పీ చైర్మన్ రేసులో ముందున్న శ్రీకాంత్ రెడ్డి..



**నంద్యాల అక్టోబర్ 25 ప్రభాతవార్త ప్రతినిధి :**
15 సంవత్సరాల తర్వాత బోయలకుంట్ల అండ్ రిజర్వుడు నంద్యాల చైర్మన్ గిరి కూడా ఆన్ రిజర్వే తెలుగుదేశం పార్టీ పుట్టినది మొదలుకొని నాడు తండ్రి రామలింగారెడ్డి నుండి నేడు శ్రీకాంత్ రెడ్డి పార్టీలోనే కొనసాగుతూ ఉన్న కూడా చైర్మన్ లాంటి పదవులకు దూరంగా ఉన్నారు నాడు ఆది నాయకుడు స్వర్గీయ భూమా నాగిరెడ్డి కి ఇచ్చిన మాట కోసం ఉమ్మడి కర్నూలు జిల్లా పరిషత్ చైర్మన్ పదవిని పి పి నాగిరెడ్డికి త్యాగం చేశారు పిపి నాగిరెడ్డి సొంత మండలం గోస్పాడు అయిన కూడా భూమా మాట కోసం సిరివల్ల మండలాన్ని పీపీకి త్యాగం చేసి అతనిని జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి ఎంపిక ఎంపిక చేశారు అయితే తిరిగి 15 సంవత్సరాల తర్వాత ఉమ్మడి జిల్లా నుండి నంద్యాల జడ్పీ చైర్మన్ పదవి ప్రత్యేకంగా కావడం దీనికి తోడు చైర్మన్ గిరి కూడా రిజర్వేషన్ లేకుండా కావడం అలాగే సిరివల్ల మండలం జెడ్పిసిటి కూడా రిజర్వేషన్ లేకుండా కేటాయించడంతో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు బోయలకుంట్ల శ్రీకాంత్ రెడ్డి జెడ్పీసీటీగా నామినేషన్ చేయడం జరిగింది . నాడు త్యాగం చేయగా నీడైనా ఆది నుండి పార్టీ కోసం కష్టపడిన శ్రీకాంత్ కు జడ్పీ చైర్మన్ పదవి దక్కిన అని మేధావులు అంటున్నారు తెలుగుదేశం పార్టీలో ఆది నుండి కొనసాగుతున్న సీనియర్ నేత ఆయన శ్రీకాంత్ రెడ్డి కి ఈసారి పార్టీ చైర్మన్ గిరి పదవి అప్పగించాలని మేధావులు రాజకీయ ప్రముఖులు కోరుతున్నారు పార్టీ కోసం ముఠా కక్షలో లో జన్మనిచ్చిన తండ్రిని కూడా పోగొట్టుకున్న శ్రీకాంత్ రెడ్డి ఆ పదవికి అర్హుడని రాజకీయ ప్రముఖులు చెబుతున్నారునంద్యాల జడ్పీ చైర్మన్ రేసులో సీనియర్ టీడీపీ నాయకులు కాటంరెడ్డి శ్రీకాంత్ రెడ్డి ముందు వరుసలో ఉన్నారు. ఆయన శిరువెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామానికి చెందిన వారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి నమ్మకమైన కార్యకర్తగా జెండా మోస్తున్నారు.

తొలినాటి రాజకీయాల్లో ఆయన తండ్రి కాటంరెడ్డి రామలింగారెడ్డి మాజీ మంత్రి ఎస్.వి. సుబ్బారెడ్డి కి కుడి భుజంగా ఉండేవారు. 1983 లో ఎస్ .వి.సుబ్బారెడ్డి గెలుపులో కీలకపాత్ర పోషించారు . వివిధ కారణాల వల్ల ఎస్.వి. సుబ్బారెడ్డి ఆళ్లగడ్డ రాజకీయాల నుంచి తప్పుకుని కర్నూలు లోక్ సభ ( పత్తికొండ నియోజకవర్గం) రాజకీయాల వైపు వెళ్లిన తర్వాత భూమా కుటుంబానికి దన్నుగా నిలిచారు. రామలింగారెడ్డి రాజకీయ కక్షలకు బలయ్యాక ఆయన వారసుడిగా వచ్చిన తనయుడు శ్రీకాంత్ రెడ్డి కూడా.. భూమా శేఖర్ రెడ్డి మొదలుకొని , భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి మరియు నేటి అఖిల ప్రియ వరకూ రాజకీయంగా వెన్నుదన్నుగా నిలిచారు.

ఫ్యాక్షన్ లో నష్టపోయిన శ్రీకాంత్ కుటుంబం శ్రీకాంత్ తండ్రి కాటంరెడ్డి రామలింగారెడ్డి ప్రస్తుత శిరువెళ్ల, రుద్రవరం, మహానంది మండలాల్లోని ఎన్నో గ్రామాలకు పెద్దమనిషి గా పేరు తెచ్చుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తొలినాళ్లలో గంగుల.. భూమా వర్గాల మధ్య ఫ్యాక్షన్ ఘర్షణలు బాగా ఉండేవి. 1985లో టీడీపీ తరుపున భూమా శేఖర్ రెడ్డి, కాంగ్రెస్ అభ్యర్థిగా గంగుల ప్రతాప రెడ్డి పోటీ చేశారు. తీవ్ర ఉద్రిక్త వాతావరణం నడుమ ఎన్నికలు జరిగాయి. శేఖర్ రెడ్డి ఎమ్మెల్యే గా ఓడిపోయారు. అయితే బోయలకుంట్లలో ఫ్యాక్షన్ రగిలింది. ఒక వివాహ వేడుకలో పాల్గొనేందుకు మహానంది వెళ్తున్న రామలింగారెడ్డి కుటుంబం పై ప్రత్యర్థులు బాంబుల తో దాడిచేశారు. ఈ దాడిలో ఆయన కుటుంబీకులు ఇద్దరు ప్రాణాలు కోల్పోయారు. జీపు నడుపుతున్న శ్రీకాంత్ రెడ్డి స్వల్ప గాయాలతో బయట పడ్డారు.

1987 లో జరిగిన మొట్టమొదటి మండలాధ్యక్ష ఎన్నికల్లో రామలింగారెడ్డి టీడీపీ అభ్యర్థి గా పోటీ చేసి మంచి మెజారిటీ తో గెలిచి పార్టీకి ఊపు తెచ్చారు. దీంతో ఫ్యాక్షన్ రాజకీయాలు మరింత వేడెక్కాయి. 1989 మే నెలలో రామలింగారెడ్డి వెళ్తున్న జీపును సీతారామపురం వద్ద ప్రత్యర్థులు అటకాయించి తుపాకులు, వేటకొడవళ్ళతో దాడి చేసి ఎంపీపీ రామలింగారెడ్డి ని ఆయన అనుచరుడు ఈశ్వరయ్యను హత్య చేశారు. ఈ విధంగా శ్రీకాంత్ రెడ్డి కుటుంబం ఫ్యాక్షన్ రాజకీయాల్లో తీవ్రంగా నష్టపోయింది. ఫ్యాక్షన్ లో రామలింగారెడ్డి గారు బలయ్యాక ఆయన పెద్ద కొడుకు శ్రీకాంత్ రెడ్డి శిరువెళ్ల మండల రాజకీయాల్లోకి వచ్చారు.

ఫ్యాక్షన్ కు వ్యతిరేకంగా శ్రీకాంత్ ఫ్యాక్షన్ రాజకీయాల వల్ల తన తండ్రి, చిన్నాన్న లతో పాటు నలుగురు రక్త సంబంధీకులను పోగొట్టుకున్న శ్రీకాంత్ ఏనాడు ప్రతీకార దాడులు చేయలేదు. భూమా నాగిరెడ్డి, శోభా నాగిరెడ్డి లు ఎంపీ, ఎమ్మెల్యే లుగా ఉన్నత స్థాయిలో ఉన్నప్పుడు.. శిరువెళ్ల మండలం లో శ్రీకాంత్ రెడ్డి ఎదురులేని నాయకుడిగా ఉన్నారు. అయినా ఫ్యాక్షన్ కు వ్యతిరేకంగా ఉంటూ జెంటిల్మెన్ రాజకీయాలే చేశారు. తన కుటుంబీకుల హత్య కేసులో కూడా ప్రత్యర్థులకు జైలు శిక్ష పడే వరకు చట్టపరమైన పోరాటమే చేశాడు తప్ప హత్యా రాజకీయాలు చేయలేదు. మండలం లోని అన్ని గ్రామాల్లో కూడా ప్రశాంత వాతావరణం ఉండేలా పాటు పడ్డారు. అందుకే ఆయనను కల్మషం లేని వ్యక్తి గా ఎంతో సౌమ్యుడిగా రాజకీయ ప్రత్యర్థులు సైతం కీర్తిస్తారు.

శ్రీకాంత్ రాజకీయ ప్రస్థానం.. చేపట్టిన పదవులు శ్రీకాంత్ రెడ్డి రాజకీయం పూర్తిగా భూమా కుటుంబం తో పాటు నడిచింది. శిరువెళ్ళలో మండల పరిషత్ కార్యాలయానికి సొంత భవనం ఉండేది కాదు. 2001 లో, శిరువెళ్ల మండలాధ్యక్షుడు గా ఎన్నికయ్యాక సొంత డబ్బులతో స్థలం కొని ప్రభుత్వానికి ఇచ్చారు. దీంతో పంచాయతీ రాజ్ శాఖ కొత్త భవనాన్ని మంజూరు చేసింది. అంతవరకు అభివృద్ధిలో వెనుకబడిన గ్రామాలన్నింటిలో రోడ్లు, రక్షిత మంచి నీరు వంటి కనీస వసతులు కల్పించి మండలాన్ని అభివృద్ధి లో ఉరకలెత్తించారు.

బోయలకుంట్ల గ్రామ సర్పంచ్ గా రెండు సార్లు..బోయలకుంట్ల సింగిల్ విండో ప్రెసిడెంట్ గా రెండు సార్లు..శిరువెళ్ల మండలాధ్యక్షుడు గా ఒక పర్యాయం.. ప్రస్తుతం రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి డైరెక్టర్ గా ఉన్నారు.. టీడీపీ మండల కన్వీనర్ గానూ, ఉమ్మడి కర్నూలు జిల్లా తెలుగు యువత అధ్యక్షుడు గాను, జిల్లా ఉపాధ్యక్షుడు గానూ, సమన్వయ కమిటీ కార్యదర్శి గానూ పని చేసి.. పార్టీ కి విస్తృత స్థాయిలో సేవలు అందించారు.

రాజకీయ దురదృష్టవంతుడు శ్రీకాంత్ ఎప్పుడో 1995 లోనే జెడ్పీ చైర్మన్ అయ్యే అవకాశం వచ్చింది. కానీ కొన్ని రాజకీయ కారణాల వల్ల , భూమా నాగిరెడ్డి మాట మేరకు పక్క మండలానికి చెంది నపి పి నాగిరెడ్డి కి శిరువెళ్ల జెడ్పీటీసీ స్థానాన్ని త్యాగం చేశారు. దీంతో శ్రీకాంత్ రెడ్డి బదులు పి పి జెడ్పీ చైర్మన్ అయ్యారు. అదే ఏడాది జిల్లా మిల్క్ డైరీ చైర్మన్ పదవి వచ్చినట్టే వచ్చి చేజారింది. 2002 లో శ్రీశైలం ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవి మొదట శ్రీకాంత్ రెడ్డి కి ఖాయమైంది. చివరి నిమిషంలో సిద్దా రాఘవరావు ని వరించింది. ఇలా ఎన్నోసార్లు ఉన్నత పదవులు అలంకరించే అవకాశాలు పోగొట్టుకున్న శ్రీకాంత్ రెడ్డి ని రాజకీయ దురదృష్టవంతుడు గా చెప్పుకోవచ్చు.

**ఈసారైనా వరించేనా..?** మూడు దశాబ్దాల తర్వాత మళ్లీ శ్రీకాంత్ రెడ్డి కి అవకాశం వచ్చింది. జెడ్పీ చైర్మన్ పదవితో పాటు శిరువెళ్ల మండలం కూడా ఓసీ జనరల్ కు రావడం ఆయనకు కలిసి వస్తోంది. పార్టీ లో సీనియర్ కావటం, జిల్లా ఎమ్మెల్యే లు, మంత్రులతో మంచి సంబంధాలు ఉండటం ఆయనకు కలిసే వచ్చే అంశాలు. దీంతో జెడ్పీ చైర్మన్ రేసులో శ్రీకాంత్ రెడ్డి ముందు వరుసలో ఉన్నట్టు రాజకీయ పరిశీలకులు అంటున్నారు.

## కూటమిలో.. కుంపట్లు..!

(మొదటి పేజీ తరువాయి ) :

స్థానిక సంస్థల ఎన్నికలపై రాజకీయ పార్టీల మధ్య పోటీ ఎంత తీవ్రంగా ఉందో స్పష్టం చేస్తున్నాయి. ఈ దశలో అసంతృప్త నాయకులను బుజ్జగించడం, రెబల్స్‌ను పోటీ నుంచి తప్పించడం, కూటమి పార్టీల మధ్య సమన్వయం సాధించడం ప్రధాన సవాళ్లుగా కనిపిస్తున్నాయి.

కూటమి నాయకత్వం సీట్ల పంపకాలపై అసంతృప్తిని చల్లార్చి, క్షేత్రస్థాయిలో కార్యకర్తలను ఏకతాటిపైకి తీసుకురాగలదా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది. రెబల్స్ బరిలో కొనసాగితే ఓట్లు చీలిపోయే ప్రమాదం ఉండగా, అంతర్గత విభేదాలు క్రాస్ ఓటింగ్‌కు దారితీస్తాయా అన్నది కూడా చర్చనీయాంశమవుతోంది. ముఖ్యంగా ఆదోని, కర్నూలు నగరంతో పాటు ఇతర స్థానిక సంస్థల పరిధిలో అసంతృప్తిని అధిగమించి అధికారిక అభ్యర్థులకు పార్టీ శ్రేణులు ఎంతవరకు సహకరిస్తాయన్నదే కీలకం. కూటమి బలం కేవలం సీట్ల సర్దుబాటులోనే కాకుండా, పోలింగ్ నాటికి ఓట్లుగా ఎంతవరకు మారుతుందో ఎన్నికల ఫలితాలే తేల్చనున్నాయి.

## ఎన్నికలపై శిక్షణ తరగతులు




**వెల్దుర్తి, అక్టోబర్25, ప్రభాతవార్త :**
పీఎం శ్రీ జడ్పీ హైస్కూల్ బాలికల పాఠశాలలో ఆదివారం ప్రిసైడింగ్ ,సహాయ ప్రిసైడింగ్ అధికారులకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై శిక్షాణ తరగతులు నిర్వహించారు. ఎంపీడీవో ( ఏ ఆర్ ఓ) చంద్రశేఖర్ రెడ్డి,మాస్టర్ ట్రైనర్స్ పోలింగ్ గురించి ఎన్నికల ప్రాసెస్ గురించి శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,ఇతర ఉద్యోగులు హాజరైనారు.

## వైభవంగా పౌర్ణమి పల్లకీ సేవ..

: నందవరం శ్రీ చౌడేశ్వరి అమ్మవారి ఆలయంలో విశేష పూజలు



**బనగానపల్లె, అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
మండలంలోని నందవరం గ్రామంలో కొలువుదీరిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థానంలో పౌర్ణమిని పురస్కరించుకొని ఆదివారం ప్రత్యేక పూజా కార్యక్రమాలు వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం అమ్మవారి మూలమూర్తికి విశేష పూజలు నిర్వహించారు. సాయంత్రం అమ్మవారి ఉత్సవమూర్తిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకీ సేవ, సహస్ర దీపాలంకరణ సేవలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు అధిక సంఖ్యలో భక్తులు, గ్రామస్తులు హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు.

## వాల్మీకి జయంతిని జయప్రదం చేయండి

**వెల్దుర్తి, అక్టోబర్25, ప్రభాతవార్త :**
ఈనెల 26న సోమవారం నిర్వహించనున్న వాల్మీకి జయంతిని జయప్రదం చేయాలని వాల్మీకి సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు వి.యం. గోపీనాథ్ నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆదివారం ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని పాతబస్టాండ్ లో ఉన్న వాల్మీకి విగ్రహం వద్దకు మండలంలోని వాల్మీకి సోదరులంతా హాజరవ్వాలని ఆయన కోరారు. వాల్మీకి మహర్షి జయంతిని పురస్కరించుకొని ప్రత్యేక పూజలు చేస్తున్నామన్నారు.

## ఎన్నికల విధులు భాధ్యతగా నిర్వర్థించాలి



**తుగ్గలి, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
త్వరలో జరగనున్న ఎంపిటిసీ, జడ్పీటిసి ఎన్నికల నిర్వహాణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి పారధర్శకతతో విధులు నిర్వర్థించాలని ఎంపిడిఓ విశ్వమోహన్, డిప్యూటి ఎంపిడివో శ్రీహారి సూచించారు. ఆదివారం స్తానిక మండల పరిషత్ కార్యాలయంలో మాస్టర్ ట్రైనర్లు ఉపాధ్యాయుడు గౌస్ ఖాసీం,పిడివో శివ లు ప్రిసిడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు తొలి విడత శిక్షణ నిర్వహించారు. ఈసంధర్భంగా వారు మాట్లాడుతు ఎన్నికల విధులను అత్యంత భాధ్యతాయుతంగా భావించి నిభంధలను తప్పకుండా పాటించాలన్నారు. ఎన్నికల హ్యాండ్ బుక్‌ను పూర్తిగా చదివి ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన పెంచుకోవాలన్నారు. ఓటరు హాక్కుకు భంగం కలుగకుండా ప్రతి ఒక్కరు తమ ఓటును సక్రమంగా వినియోగించుకునేలా చూడాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియలో అప్రమత్తతే కీలకమని, విధి నిర్వహాణలో నిర్లక్ష్యానికి తావివ్వరాదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## 51 వార్డు ఏకగ్రీవానికి బ్రేక్

: నంద్యాలలో 51 వ వార్డులో పట్టు సాదించిన వైసిపి
: ఏకగ్రీవముపై పోరాటం రద్దు చేసిన ఈసి
: యదావిదిగా నవంబరు 1న పోలింగు

**నంద్యాల, అక్టోబరు 25, ప్రభాతవార్తప్రతినిధి :**
మున్సుపల్ ఎన్నికలు రోజుకు ఒక మలుపు తిరుగు ఓటర్లకు దిక్కు తోచని విదముగా తయారు అయ్యాయి.ఏకగ్రీవలు అయినచోట వాటిని 25వరకు ప్రకటించకూడదని అలాగే చాలా చోట్ల తిరిగి నామినేషన్‌లు వేయించడముతో పాటు పోలింగు తేదిని కూడా మార్చిడము జరుగుతున్న వేళ్ల మరో సంచనల నిర్ణయాన్ని ఈసి ప్రకటించడముతో వైసిపి శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నారు. అలాఇ సంఘన నంద్యాల మున్సుపాల్టిలో చోటు చేసుకుంది.నంద్యాల మున్సుపాల్టిలోని 51వ వార్డులో తెలుగు దేశం తరుపున విజయ్ వైసిపి పార్టి తరుపున నాగమణి నామినేషన్‌లు వేడయడము జరిగింది. అయితే నామినేషన్‌ల పరిశీలన రోజునుండి అ వార్డులు పలు విచిత్రాలు చోటు చేసుకుంటున్నాయి. వైసిపి అభ్యర్థికి తెలియకుండనే అమె విత్ డ్రా చేసుకుంటునట్లు అమె సంతకమును ఫోర్జరీ చేశారు. దీనితో అమె తనకు తెలియకుండనే విత్ ఎలా చేశారని పట్టు పట్టింది. ఈవ్యవహారము చిలికి చిలిక గాలి వానగా మారడము జరిగింది. స్థానిక మాజీ శాసన సభ్యులు ఈ విషయాన్నిఇ కలెక్టఉ. జేసి తో పాటు తమ పార్టి అద్యక్షులు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకుని వెళ్లాడారు. అయన అక్కడ నుండి ఎన్నికల కమీషనరు వద్దకునంద్యాల 51వ వార్డు పేచీని పెట్టారు. దీనితో అది కాస్త రచ్చ రచ్చగా మారి చివరకు అదివారము కమీషనరు నుండి నంద్యాల ఎన్నికల అదికారికి గోముఖము వచ్చి చేరింది. అందులో 51వ వార్డు ఏకగ్రీవం చెల్లదని అందులో చాలా తప్పులు ఉన్నాయని తిరిగి ఎన్నిక జరుగాలని అదేశించారు. అన్ని స్థానాలతో పాటు నవంబరు 1వ తేదిన 51వార్డుకు కూగ పోలింగు జరుగాలని నిర్ణయము తీసుకున్నారు. దీనితో నంద్యాల మున్సుపాల్టిలో ఉన్న 52 వార్డులకు యదావిది నవంబరు1న పోలింగు జరుగనుంది. అయితే ఫోర్జరీతో గట్టేక్కుదామని అనుకున్న అదికారి పార్టి కంగుతిన్నదని అంటున్నారు. మొత్తం మీద నంద్యాలవైసిపి పార్టి అక్కడున్న మాజీ శాసన సభ్యులు శిల్పారవిచంద్రకిశోరురెడ్డి విక్రమార్కుడులాగా పోరాడి 51వార్డుకు తిరిగి పోలింగు నిర్విహించే విదంగా తన పట్టు సాదించారు.



## హైకోర్టు ఉత్తర్వులిచ్చినా వంట చేయడానికి అనుమతినివ్వరా..



**హొళగుంద, అక్టోబరు 25, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన హొళగుందలోని జిల్లా పరిషత్ హైస్కూల్‌లో డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం ద్వారా పిల్లలకు వడ్డించే మధ్యాహ్న భోజన పథకం నిర్వహణను హొళగుంద మదీనా పొదుపుగ్రూపు లక్ష్మి అధ్యక్షురాలు బి.ఎస్.రిజ్వానా ఎన్నో ఏళ్ల నుంచి నిర్వహిస్తున్నారన్నారు. అయితే కొన్ని అనివార్య కారణాల వల్ల వంట ఏజెన్సీని త్రిమెన్ కమిటీ వారు వంట చేయకూడదంటూ ఆదేశించడంతో వంట చేయలేకపోయారు. మదీన పొదుపు గ్రూపు వారికి వంట చేయడానికి అనుమతులు లేవంటూ అధికారులు నోటీసులు జారీ చేయడంతో మదీన పొదుపులక్ష్మి గ్రూపు అధ్యక్షురాలు బి.ఎస్.రిజ్వానా హైకోర్టుకు వెళ్లి యాంటీ స్టేటస్‌కో పొందారు. ఈనెల 5వ తేదీన గౌరవ హైకోర్టు డొక్కా సీతమ్మ మధ్యాహ్న పథకం వంట నిర్వహణకు మదీన పొదుపు లక్ష్మి అధ్యక్షురాలు బి.ఎస్.రిజ్వానాకు అనుమతినిచ్చింది. అయితే సెలవుదినం కావడంతో ఇస్తామని, ఇప్పుడు మాట తప్పుతున్నారని రిజ్వానా వాపోయారు. ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓ-1 సుధారాణి, ఎంఈఓ-2 కబీర్‌సాబ్‌లను ఆదివారం మదీనా పొదుపుగ్రూపు లక్ష్మి అధ్యక్షురాలు బి.ఎస్.రిజ్వానా, కుటుంబ సభ్యులు అడిగారు. హైకోర్టు వంట చేయడానికి అనుమతినిచ్చినా అధికారులు నిర్లక్ష్యం వహించడం ఏమిటని ప్రశ్నించారు. ఇదెక్కడి న్యాయమని వాపోయారు. కోర్టు అనుమతించినా అధికారులు నిరాకరించడం సరికాదన్నారు. ఎంఈఓ కార్యాలయం ముందు హైకోర్టు అనుమతి పత్రాన్ని పట్టుకుని కుటుంబ సభ్యులతో కలిసి నిరసన తెలియజేశారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్, డీఈఓ విచారించి చర్యలు తీసుకోవాలని కోరారు.

## నగ్రంధాలయాన్ని తనిఖీ చేసిన కార్యదర్శి



**కోవెలకుంట్ల, అక్టోబరు 25,ప్రభాతవార్త**
సంజామల గ్రందాలయానికి గ్రందాయల ప్రాన కార్యదర్శి ప్రకాశ్ అకస్మికంగా తనిఖీ చేసినట్లు అదికారి బాలతిమ్మారెడ్డి చెప్పారు. అదివారము ఉదయం 10గంటల సమయంలో జిల్లా ప్రదాన కార్యదర్శి అకస్మికంగా తనికీ చేపట్టారు. ఈసందర్భముగా అక్కడునన్న రికార్డులు తనికీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## ప్రిసైడింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

- ఎంపీడీఓ నూర్జహాన్




**మంత్రాలయం, అక్టోబరు 25, ప్రభాతవార్త;**
ఎన్నికలు జరిగే రోజు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని ఎంపీడీఓ నూర్జహాన్ అన్నారు. ఆదివారం స్థానిక ఐకేపీ కార్యాలయంలో పీఓ, ఏపీఓలకు ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ట్రైనింగ్ పూర్తి అయిన అధికారులు రామ్మోహన్, ప్రాణేష్ఆచారి, ప్రభాకర్ నేతృత్వంలో జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలింగ్ రోజుకు బ్యాలెట్ బాక్సులను సిద్ధం చేసుకోవాలన్నారు. చెల్లుబాటు అయ్యే ఓట్లు, చెల్లుబాటు కాని ఓట్లను జాగ్రత్తగా పరిశీలన చేయాలన్నారు. అధికారులు ఎన్నికల కమిషన్ ఆదేశాలను తప్పకుండా పాటించాలన్నారు.

## మీరు బలిజిలకు ఎందకు సీటు ఇవ్వలేదు




**నంద్యాల,క్రైమ్, అక్టోబరు 25,ప్రభాతవార్త**
రాష్ట్ర తెలుగు దేశం పార్టితో ఎవిఆర్ ప్రసాదు అనే వ్యక్తి ఎక్కడ అన్యాయం జరుగు లేదని స్వయాన ఎవిఆర్ ప్రసాదే చెప్పారు. అదివారము సాయంత్రము తెలుగు దేశం పార్టి కార్యాలంఒల అయన మీడియాతో మాట్లాడుతూ బలిజకఅన్యాయం చేశారని వైసిపి చెబుతున్న అసత్య ప్రచారానికి అయనఖండించారు సరే మాకు అన్యాయం జరిగిందని అంటున్నారు. మీరు ఈ ఎన్పికల్లో బలిజలకు ఎందుకు చైర్మన్ టికెట్టు ఇవ్వలేదని ప్రశ్నించారు. ఒకరి వేలు ఎత్తి చూపించే ముందు మీరు సక్రమంగాఉన్నారో లేదో తెల్చుకోవాలని అన్నారు.ముఖ్యంగా మా పార్టిలో నాకు న్యాయమే జరుగుతుందని చెప్పారు.

## మున్సిపల్ ఎన్నికల.. బరిలో.. 146 మంది

**డోన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
మున్సిపల్ బరిలో 146 మంది ఉన్నట్లు ఎన్నికల అధికారులు తెలిపారు 36 వార్డులకు గాను 146 మంది పోటీలో నిలబడ్డారు అందులో 28 చోట్ల టిడిపి 33 చోట్ల వైసిపి పోటీలో నిలబడగా బిజెపి జనసేన సిపిఐ సిపిఎం పార్టీలో వివిధ స్థానాల్లో నిలబడ్డారు ఇండిపెండెంట్ అభ్యర్థులు అత్యధికంగా పోటీలో నిలిచారు రసవత్తరంగా నువ్వా నేనా అనే రీతిలో వీధి వీధి ప్రజలను అభ్యర్థిస్తూ ప్రచారాలు మోగిస్తున్నారు మరి పట్టణ ప్రజలు ఒకటో తేదీ నాడు ఎవరికి తీర్పిస్తారో చూడాలి మరి

# కాంగ్రెస్ పార్టీలో.. సీట్ల వివాదం

: లక్ష్మి నరసింహా యాదవ్‌కు 5 లక్షలు డబ్బు ఇచ్చాను అన్న మహిళా కార్యకర్త
: ఖండించిన లక్ష్మినరసింహ యాదవ్
: కర్నూలు జిల్లా కాంగ్రెస్ ఇంచార్జ్ మహిళా నాయకురాలి ఆరోపణలు
; బిఫారం అందలేదంటున్న కాంగ్రెస్ ఓబీసీ మహిళా అధ్యక్షురాలు

**కర్నూలు అర్బన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త**
కాంగ్రెస్ పార్టీలో సీట్ల వివాదంపై జిల్లా స్థాయిలో బహిర్గతమయ్యాయి. కాంగ్రెస్ పార్టీలో జెడ్పీటీసీ బిఫారం కొరకు గోనెగండ్ల మండలంలోని జెడ్పీటీసీ స్థానానికి పోటీ చేసేందుకు బి ఫారం ఇస్తామని హామీ ఇచ్చి, తన నుంచి రూ.5 లక్షలు తీసుకున్నారని కర్నూలు జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి లక్ష్మీనరసింహ యాదవ్ పై కాంగ్రెస్ ఓబీసీ జిల్లా మహిళా అధ్యక్షురాలు కమ్మరి భాగ్యమ్మ ఆరోపించారు. నామినేషన్ దాఖలు చేసినప్పటికీ తనకు బి ఫారం అందలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, ఈ ఆరోపణలను లక్ష్మీనరసింహ యాదవ్ ఖండించారు. భాగ్యమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. జెడ్పీటీసీ అభ్యర్థిగా పోటీ చేయాలనే ఉద్దేశంతో పార్టీ నాయకుడు లక్ష్మీనరసింహ యాదవ్‌ను సంప్రదించినట్లు పేర్కొన్నారు. తనకు బిఫారం అందిస్తానని పలుమార్లు హామీ ఇవ్వడంతో నామినేషన్ దాఖలు చేసినట్లు తెలిపారు. ఈ క్రమంలో అక్టోబర్ 23న రూ.5 లక్షలు నగదు రూపంలో అందజేసినట్లు ఆరోపించారు. అయితే, డబ్బులు ఇచ్చిన తర్వాత కూడా బిఫారం అందకపోవడంతో పలుమార్లు సంప్రదించినట్లు చెప్పారు. మరో అభ్యర్థికి బిఫారం అందినట్లు తెలియడంతో తనకు అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ వ్యవహారంపై పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేయాలని భావిస్తున్నట్లు తెలిపారు. పార్టీ కోసం పనిచేసిన తనకు న్యాయం చేయాలని కాంగ్రెస్ నాయకత్వాన్ని కోరారు. మరోవైపు, తనపై వచ్చిన ఆరోపణలను లక్ష్మీనరసింహ యాదవ్ ఖండించారు. మహిళా నాయకురాలు తనను సంప్రదించలేదని డబ్బు ఇచ్చినట్లు ఆరోపణలు నిజం లేదని తెలిపారు. దీంతో కాంగ్రెస్ పార్టీలో జెడ్పీటీసీ బిఫారం కేటాయింపు వ్యవహారం చర్చనీయాంశంగా మారింది.



# ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం



**బనగానపల్లె, అక్టోబర్ 25 ప్రభాత వార్త :**
మండలంలోని నందవరం గ్రామంలో వెలసిన శ్రీ చౌడేశ్వరి అమ్మవారి దేవస్థాన అభివృద్ధికి హైదరాబాద్‌లోని బాలాజీనగర్, యాప్రాల్ వాస్తవ్యులు సత్తికేల రమణయ్య, ఆయన ధర్మపత్ని తులశమ్మ, వారి కుమారుడు వెంకట శ్రావణ్‌కుమార్, ఆయన ధర్మపత్ని నందిని, వారి కుమారుడు మధు శ్రీయాన్ కుటుంబ సభ్యులు రూ.5 లక్షల విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ డెవలప్‌మెంట్ కమిటీ చైర్మన్ పి.వి. కుమార్‌రెడ్డి, ఆలయ కమిటీ చైర్మన్ పి.వి. నాగార్జునరెడ్డి సమక్షంలో ఆలయ అర్చకులకు అందజేశారు. ఈ సందర్భంగా దాత కుటుంబ సభ్యులను ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలను అందజేశారు. ఆలయ అభివృద్ధికి రూ.5 లక్షల విరాళం అందించిన దాత కుటుంబ సభ్యులను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు.



## కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరుతూ ధనుంజయ ప్రచారం



**కర్నూలు సీటీ ప్రభాతవార్త అక్టోబరు 25 :**
కర్నూలు కార్పొరేషన్ పరిధిలోని 50 వార్డు కూటమి అభ్యర్థి హేమలత గేలిపించండి అని ధనుంజయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రచారం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ధనుంజయ మాట్లాడుతూ అభివృద్ధి కోసం కూటమి అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్దపాడు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఉన్న సమస్యలను పరిష్కారం కోసం పాణ్యం ఎమ్మెల్యే శ్రీమతి గౌరు చరిత వెంకట రెడ్డి గారితో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కర్నూలు జిల్లా కురువ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఈ నెల 27న.. యాగంటి ఆలయంలో..వేలం

: యాగంటి ఆలయంలో కొబ్బరి చిప్పలు, తలనీలాల హక్కులకు వేలం
ఈ నెల 27న సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం

**బనగానపల్లె, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
ఎర్రమల కొండల్లో వెలసిన ప్రముఖ పుణ్యక్షేత్రం యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి చెందిన కొబ్బరి చిప్పలు, తలనీలాలు పోగుచేసుకునే హక్కును కేటాయించేందుకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ బండి మోళేశ్వర రెడ్డి, కార్యనిర్వహణాధికారి పాండురంగారెడ్డి తెలిపారు. ఈ మేరకు అక్టోబర్ 27, 2026న ఉదయం 10 గంటలకు యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థాన ప్రాంగణంలో సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి, అర్హత కలిగిన వ్యక్తులు నిబంధనల ప్రకారం తగిన డిపాజిట్ చెల్లించి వేలం కార్యక్రమంలో పాల్గొనవచ్చని తెలిపారు. వేలానికి సంబంధించిన ఇతర వివరాలను ఆలయ కార్యాలయంలో తెలుసుకోవచ్చని పేర్కొన్నారు.

## ఆర్యవైశ్యులతో మాట్లాడుతున్న యువ నాయకుడు కోట్ల రాఘవేంద్ర రెడ్డి



**డోన్ అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల గురించి ఆదివారం యువ నాయకుడు కోట్ల రాఘవేందర్ రెడ్డి ఆర్యవైశ్యుల సంఘం నాయకులతో మాట్లాడుతూ కోట్ల కుటుంబానికి సహకరించాలని నాయకులను అభ్యర్థించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# యాగంటి ఆలయానికి.. విరాళం



**బనగానపల్లె, అక్టోబర్ 25 ప్రభాత వార్త :**
మండలంలోని ఎర్రమలకొండల్లో కొలువు దీరిన యాగంటి శ్రీ ఉమామహేశ్వర స్వామి దేవస్థానానికి బెంగళూరుకు చెందిన దాసరి వీరవెంకట రమణ, అనంతలక్ష్మి దంపతులు రూ.10,116 విరాళాన్ని అందజేశారు. ఈ విరాళాన్ని ఆలయ ఈఓ పాండురంగారెడ్డి, ఆలయ చైర్మన్ బండి మోలీశ్వరరెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా దాతలకు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, తీర్థప్రసాదాలు, శేషవస్త్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు మహేష్ శర్మ, సత్యనారాయణ శర్మ, ప్రవీణ్ శర్మ, రాఘవేంద్ర శర్మ, లోకనాథ్ శర్మ, దేవేంద్ర శర్మ, ఆలయ సిబ్బంది రమేష్‌బాబు, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ తరపున జెడ్పీటీసీ అభ్యర్థిగా.. ఆర్.సి.యువరాజు పోటీ

**మంత్రాలయం, అక్టోబరు 25, ప్రభాతవార్త;**
కర్నూలు జిల్లా పరిషత్ కార్యాలయంలో జిల్లా రిటర్నింగ్ అధికారి ఓబులేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఇన్‌చార్జి లక్ష్మీనారాయణ యాదవ్, మంత్రాలయం ఇన్‌చార్జి కె.బాబురావు చేతులమీదుగా మంత్రాలయం మండలానికి చెందిన ఆర్.సి.యువరాజుకు ఆదివారం బీఫామ్ అందజేశారు. జెడ్పీటీసీ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేయనున్నారు. మన గ్రామం, మన అభివృద్ధి అనే నినాదంతో కాంగ్రెస్ పార్టీ మాజీ సీఎం ముఖ్యమంత్రి డా.వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుమార్తె, ఏపీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలరెడ్డి వారే మా నమ్మకం, మా బలం అంటూ పోటీకి సిద్ధమన్నారు. హస్తం గుర్తుకే మన ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# అల్లుగుండు వైకాపా నాయకునిపై దాడి కేసులో తెదేపా నాయకుల అరెస్ట్

**వెల్దుర్తి,అక్టోబర్25,ప్రభాతవార్త :**
స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలోని అల్లుగుండు గ్రామంలో వైకాపా నాయకుడు మర్రెడ్డి శ్రీరాంరెడ్డి పై తెదేపా నాయకులు దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనకు సంబంధించిన కేసులోని ముద్దాయిలైన అల్లు గుండు గ్రామానికి చెందిన 1) గజ్జి దశరథుడు, 2) గజ్జి బాల మద్దయ్య, 3) గజ్జి నాగమద్దయ్య, 4) గజ్జి మధు పుట్లూరు మధు, 5) గజ్జి బుగ్గ రమేష్, 6) బుగ్గ రామాంజనేయులు అను వారిని గ్రామ శివారులలో ఆదివారం సాయంత్రం అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఎస్సై నరేష్ తెలిపారు. ముద్దాయిలను విచారించగా తమను శ్రీరామ్ రెడ్డి గతంలో ఇబ్బందులకు గురిచేశారని, తమలో తమకు గొడవలు పెడుతున్నారని దీంతో తాము కక్ష పెంచుకొని దాడికి పాల్పడినట్లు తెలిపినట్లు ఎస్సై పేర్కొన్నారు.

# బెలూం గుహలు..!



**కొలిమిగుండ్ల ,అక్టోబరు 25, ప్రభాతవార్త;**
బెలూం గుహలు ఆంధ్రప్రదేశ్ రాయలసీమలోని నంద్యాల జిల్లాలోని కొలిమిగుండ్ల మండలంలో మండల కేంద్రానికి 5 కిలోమీటర్ల దూరంలో ఉన్నాయి. భారత ఉపఖండంలో మేఘాలయ గుహల తరువాత ఇవే రెండవ అతిపెద్ద గుహలుగా భావిస్తున్నారు. ఇప్పుడు కనుమరుగైన చిత్రావతి నది వల్ల నిత్యం ఉండే భూగర్భ జలాల ప్రవాహం వల్ల కొన్ని వేల సంవత్సరాల కాలంలో సహజంగా ఏర్పడిన గుహలు ఇవి. ఇవి ఎర్రమల ప్రాంతంలోని సున్నపురాతి నిల్వలలో ఏర్పడిన గుహల సముదాయంలో భాగం. ఈ సముదాయం లోని మరి కొన్ని గుహలు బిళ్ళ సురగం, సన్యాసుల, యాగంటి, యెర్రజరి, ముచ్చట్ల చింతమాను గుహలు.

ఒక అంతర్జాతీయ పర్యాటక ప్రదేశంగా అలరారే ప్రత్యేకతలు ఎన్నో బెలూం గుహల సొంతం. పొడవైన సొరంగమార్గాలు, జాలువారే శిలాస్ఫటికాలు, రకరకాల శిలాకృతులు, అడుగడుగునా అబ్బురపరిచే అద్భుతాలు బెలూం గుహల ప్రత్యేకత. ముఖద్వారం కంటే 46 మీ. లోతున ఉండే పాతాళగంగ ఈ గుహల్లోకెల్లా లోతైన ప్రదేశం.

బెలూం గుహలు పది లక్షల సంవత్సరాల క్రితం ఏర్పడినవని నిపుణుల అభిప్రాయం.సా.శ..పూ. 4,500 సంవత్సరాల ప్రాంతంలో అక్కడ మానవుడు నివసించినట్లు గుహల్లో లభించిన మట్టిపాత్రల ద్వారా తెలుస్తోంది. 1884లో మొదటిసారిగా రాబర్ట్ బ్రూస్ ఫూట్ అనే ఆంగ్లేయుడు బెలూం గుహల ఉనికి గురించి ప్రస్తావించాడు.

తరువాత దాదాపు ఒక శతాబ్దం వరకు వాటి గురించి ఎవరి ద్వారా ప్రస్తావన జరగలేదు. 1982లో డేనియల్ గెబావర్ నాయకత్వంలో గుహలకు సంబంధించిన జర్మన్ నిపుణుల బృందం వీటిని సందర్శించి, పరిశీలించింది. బెలూం గుహల ఉనికి గురించి ఈ బృందం ద్వారానే బయటి ప్రపంచానికి ప్రముఖంగా తెలిసిందని చెప్పవచ్చు. ఈ బృందానికి రామస్వామిరెడ్డి, చలపతిరెడ్డి, మద్దులేటి అనే ముగ్గురు స్థానికులు సహకరించారు. 1988లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం దీన్ని రక్షిత స్థలంగా ప్రకటించింది. 2002 ఫిబ్రవరి నుంచి బెలూం గుహలను సందర్శించడానికి ప్రజలను అనుమతించారు

అప్పటినుంచి ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ ఈ గుహలను, చుట్టుప్రక్కల ప్రాంతాలను అభివృద్ధి పరుస్తోంది. 1985లో బెలూం గుహలను రాష్ట్ర ప్రభుత్వం స్వాధీనపరచుకుంది. 1999లో రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ అధీనంలోకి వచ్చిన ఈ గుహలలో పర్యాటకుల కోసం 1.5 కిలోమీటర్ల దూరం వరకు సిమెంట్, స్లాబ్ రాళ్ళతో నడవటానికి అనుకూలంగా దారి నిర్మించారు.

**గుహల అభివృద్ధి, విశేషాలు :**
సహజత్వానికి లోపం రాకుండా బెలూం గుహల అందాలు ద్విగుణీకృతమయ్యే విధంగా విద్యుత్ దీపాలను అమర్చారు. దిగుడు బావి మాదిరిగా ఉన్న ప్రవేశద్వారాన్ని పూర్తి రూపురేఖలు మార్చేసి, భూమికి 20 మీటర్ల అడుగున ఉన్న గుహల్లోకి వెళ్లేందుకు మెట్లు నిర్మించారు. గుహల లోపల పర్యాటకులు ఆక్సిజన్ కోసం ఇబ్బంది పడకుండా ఉండేందుకు లోపలికి గాలిని పంపే ఆక్సిజన్ బ్లోయర్లు ఏర్పాటుచేశారు . గుహల్లోపల ఫౌంటెన్, కృత్రిమ కొలను ఏర్పాటు చేయటంతో, గుహలు మరింత అందాన్ని సంతరించుకున్నాయి. 2002లో బెంగళూరులో నిర్వహించిన పర్యాటకం అండ్ ట్రావెల్ ఫెయిర్‌లో బెలూం గుహలు అత్యుత్తమ పర్యాటక కేంద్రంగా నిలిచాయి గుహల అభివృద్ధికి గానూ ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థకు 2003లో భారత ప్రభుత్వం నుంచి నేషనల్ పర్యాటకం పురస్కారం లభించింది.

బెలూం గ్రామ సమీపంలో గల చదునైన వ్యవసాయ భూమి



అడుగున ఈ గుహలు ఉన్నాయి. ఈ గుహలకు దిగుడు బావి వంటి మూడు దారులు ఉన్నాయి. మధ్యలో ఉన్న దారి గుహల్లోకి ప్రవేశ ద్వారంగా ఉపయోగపడుతోంది. ఈ గుహల్లోకి వెళ్లేదారి బిలంలా ఉంటుంది. దాంతో వీటిని బిలం గుహలుగా పిలిచేవారని, అదే పేరు కాలక్రమంలో బెలూం గుహలుగా మారిందని భావిస్తున్నారు. బెలూం గుహలు విశాఖపట్నం జిల్లాలోని బొర్రా గుహల కంటే పొడవైనవి. వీటిలో పొడవాటి మార్గాలు, విశాలమైన ఛాంబర్లు, మంచినీటి గ్యాలరీలు మొదలైనవి ఉన్నాయి. గుహల పైకప్పు నుంచి కిందికి వేలాడుతున్న స్ఫటికాల వంటి శిలాకృతులను ఖిస్టాలక్ టైట్‌ఖి లని, కింది నుంచి మొలుచుకొని వచ్చినట్లు కనపడే ఆకృతులను ఖిస్టాలగ్ మైట్‌ఖి లని అంటారు. వీటి రకరకాల ఆకారాలను బట్టి, స్థానికులు వీటికి కోటిలింగాలు, మండపం, సింహద్వారం, పాతాళగంగ వంటి పేర్లు పెట్టి పిలుస్తున్నారు. సహజసిద్ధంగా ఏర్పడిన శివలింగం పర్యాటకులను భక్తిభావంలో ముంచుతుంది.

**చారిత్రక ప్రాముఖ్యత :**
ఈ గుహల్లో ప్రచీన కాలంలో జైన, బౌద్ధ భిక్షువులు నివసించేవారనడానికి ఆధారాలున్నాయి. ఇక్కడ లభ్యమైన బౌద్ధమత అవశేషాలను అనంతపురంలోని మ్యూజియంలో ఉంచారు. బౌద్ధశకానికి పూర్వం నాటి పాత్రలు కూడా లభించగా అవి సా.పూ.4500 నాటివని ఆర్కియలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) గుర్తించింది.

**జీవశాస్త్ర విశేషాలు :**
అంధ్రాకాయిడ్స్ వర్గానికి చెందిన ఒక కొత్త ఆంత్రపాడ్‌ను పాతాళగంగ చేంబర్లో గుర్తించారు. కంటికి కనపడని ఈ చిన్న జీవికి అంధ్రాకాయిడ్స్ గెబావరి అనే పేరు పెట్టారు.

**గుహల్లోని ముఖ్య భాగాలు**
సింహద్వారం శిలాస్ఫటికాలతో సహజంగా ఏర్పడిన సింహం తల ఆకారంలోని తోరణం

కోటిలింగాల గది ఇక్కడ వేల కొద్దీ శిలాస్ఫటికాలు శివలింగాల ఆకృతిలో ఏర్పడి చూపరులను అబ్బురపరుస్తాయి. గుహ పైకప్పు నుంచీ, కింద నుంచీ పరిగిన శిలాస్ఫటికాలు కలుసుకుని ఏర్పడి స్తంభం ఒకటి ఇక్కడ ఉంది.

పాతాళగంగ ఇది నిత్యం ప్రవహిస్తూ భూగర్భంలోకి వెళ్ళిపోయే చిన్న ఏరు. ఇది ఆగ్నేయం నుంచి వాయవ్య దిశకు ప్రవహిస్తుంది. గుహలకు 2 కి.మీ దూరంలో ఉన్న బెలూం ఊరిలోని ఒక బావి వద్దకు ఈ పాతాళగంగ ప్రవహిస్తుంది అని నమ్మిక.

సప్తస్వరాల గుహ ఇక్కడి శిలాస్ఫటికాలని కర్రతో కానీ వేళ్ళతో కానీ మీటినప్పుడు సంగీతం లాగా వినిపిస్తుంది. దీన్ని 2006లో పర్యటకులకు అందుబాటులోకి తెచ్చారు.

ధ్యానమందిరము ఇది ప్రవేశద్వారం దగ్గార్లో ఉంటుంది. ఇక్కడి ఒక ఆసక్తిదాయక అంశం తలగడతో పాటు ఉన్న మంచం ఆకారం. ఇక్కడ ప్రాచీన కాలంలో ఋషులు ఉండేవారని స్థానిక కథనం. ఈ ధ్యానమందిరాన్ని బౌద్ధ భిక్షువులు ఉపయోగించేవారు. అప్పటి అవశేషాలు ఎన్నో ఇక్కడ లభ్యం కాగా అవి ఇప్పుడు అనంతపురంలోని మ్యూజియంలో ఉన్నాయి.

వేయిపడగలు ఇక్కడి శిలాస్ఫటికాల కూర్పు నాగుపాము పడగను తలపిస్తుంది. పైకప్పు నుంచి వేలాడే శిలాస్ఫటికాలు వేల నాగుపాములు పడగలు విప్పాయా అన్నటు ఉంటాయి.

మర్రిచెట్టు గది ఈ ప్రదేశం ఒక పెద్ద స్తంభంతో, పైనుంచి వేలాడే శిలాఫటికాలతో ఉండి, ఊడల మర్రిని తలపిస్తుంది.

మండపం గుహల్లోని ఈ ప్రదేశం విశాలంగా, పక్కన శిలాస్ఫటికాలతో ఉంది ఒక మండపాన్ని తలపిస్తుంది.







# శ్రీశైల.. గిరిప్రదక్షిణ..!



**శ్రీశైలం ప్రాజెక్టు అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
పౌర్ణమి ఘడియలు ఉండడంతో దేవస్థానం శ్రీశైల గిరిప్రదక్షిణ కార్యక్రమాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం సాయంత్రం శ్రీస్వామి అమ్మవార్ల మహామంగళహారతుల అనంతరం ఈ గిరిప్రదక్షిణ ప్రారంభమైంది. ఆలయ మహాద్వారం నుండి మొదలైన ఈ ప్రదక్షిణ గంగాధరమండపం, అంకాళమ్మ ఆలయం, నందిమండపం, బయలువీరభద్రస్వామి ఆలయం నుండి అలంకారేశ్వర ఆలయం మీదుగా వలయ రహదారిపైకి చేరుకుంది. అక్కడి నుండి సారంగధర మఠం మీదుగా సాగి హేమారెడ్డి మల్లమ్మ మందిరం వద్దకు చేరుకుంది. హేమారెడ్డి మల్లమ్మ మందిరం నుంచి మహిషాసురమర్ధిని, రుద్రాక్షమఠం, విభూతిమఠాల మీదుగా రుద్రవనంలోకి చేరుకుంది. రుద్రవనం నుంచి నందిమండపం వద్దకు రావడంతో ఈ గిరి ప్రదక్షిణ ముగిసింది. శ్రీశైలక్షేత్రములోని ప్రాచీన మఠాలను, ఆలయాలను భక్తులచేత దర్శింపజేయిస్తూ వారిలో భక్తిభావాలను మరింతగా పెంపొందింప జేయాలని, అదేవిధంగా క్షేత్రాన్ని ఆధ్యాత్మికంగా తీర్చిదిద్దడంలో భాగంగా ఈ గిరిప్రదక్షిణను నిర్వహించడం జరిగింది. గిరిప్రదక్షిణ లో పాల్గొన్న భక్తులందరికీ ప్రదక్షిణానంతరం శ్రీస్వామివార్లదర్శనం కల్పించబడింది.

# మా అభ్యర్థులపై దాడి చేస్తే.. ఊరుకోం

**: ఇలా చేస్తే ప్రత్యక్షరాజకీయాల్లోకి వస్తా**



**నంద్యాల, అక్టోబర్ 25, ప్రబాతవార్తప్రతినిధి :**
నంద్యాల మున్సుపల్ ఎన్నికల్లో నా తరుపున స్వతంత్రము అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుజాత భర్తపై దాడి చేయడము రాక్షస చర్యగా బావిస్తున్నానని ప్రముఖ పారిశ్రామిక వేత్త గోళ్ల రాజేస్ అగ్రహం వ్యక్తం చేశారు ఆదివారము నంద్యాల పట్టణంలోని హోటల్ సూరజ్ గార్డులో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేషములో అమన మాట్లాడుతూ మున్సుపల్ ఎన్నికల్లో 52వార్డులో స్వతంత్ర కౌన్సిలర్ అభ్యర్థిలారి సుజాత భర్తపై దాడి జరిగిందని అలాగే తన సేవా కార్యక్రమాలకు సంబందించిన టెంటను గుర్తు తెలియని వ్యక్తులుతొలగిచి నా దుఖాణమునకు సంబందించిన సెట్టర్ పగుగొట్టడానికి ప్రయత్నించారని రాజేష్ అరోపించారు. 52 వార్డులో తన అభ్యర్థి తలారసుజాత తరుపున అమె భర్త ఇంటింటి ప్రచరాము నిర్వహిస్తుడం౧ నిన్న సాయంత్రము5.30, నుండి 6.30 మద్య కొందరు దాడికి పాల్పడ్డారని అరోపించారు. నామినేషన వేసిన వ్యక్తి భర్తనా అంటు ప్రశ్నిస్తూ దాడి చేశారని చెప్పారు. ఎన్నికల సమయంలో ఇలాంటి ఘటనలు చోటు చేపసుకోవడము బాదాకరమని అన్నారు. అలాగే నిన్ని రాత్రి గుర్తు తెలియిని వ్యక్తులు తమ సేవా ట్రస్టు దుఖాణాల సెట్టరు పగులగొట్టడానికి ప్రయత్నించారని అరోపించారు. ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశ్యంతో తాను ప్రత్యక్ష తాను ప్రత్యక్ష రాజకీయాల్లోకి రావాలని బవిస్తున్నానని తెలిపారు. ఇలాంటి ఖడులకు తాము భయపడబోమని ప్రజలు తమ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా అదికారులు పోలీసులు మీడియా సహించాలని కోరారు.



# రోడ్డు ప్రమాదంలో ఏడవ తరగతి విద్యార్థి మృతి



**బేతంచర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
మండల పరిధిలోని ఆర్ఎస్ రంగాపురం నుండి మద్దిలేటి స్వామి వెళ్ళు రహదారిలో ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో సుసుమంత్(13) అనే ఏడో తరగతి విద్యార్థి మృతి చెందాడు. రంగాపురం గ్రామానికి చెందిన కుమ్మరి బాలాజీ పుష్పావతి రెండో కుమారుడైన సుసుమంత్ ఆటోలో వెళుతుండగా తీవ్ర గాయాల గురయ్యాడు చికిత్స నిమిత్తం బేతంచర్లకు తరలించగా అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు మృతునిసోదరుడు భాను ప్రకాష్ కూరగాయల గురయ్యాడు సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

# ఎట్టకేలకు.. అభ్యర్థుల జాబితా విడుదల

**: చైర్మన్ కు ఏడుగురు అభ్యర్థులు 28 వార్డులకు 119 మంది కౌన్సిలర్ అభ్యర్థులు**



**బేతంచర్ల, అక్టోబర్ 25 ప్రభాతవార్త:**
సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ నామినేషన్ల ప్రక్రియలో భాగంగా అభ్యర్థుల జాబితాను తాత్కాలికంగా నిలిపివేసిన విషయం తెలిసిందే ఎట్టకేలకు ఆదివారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు రిటర్నింగ్ అధికారి హరిప్రసాద్ తో పాటు ఎన్నికల అధికారులు అభ్యర్థుల తుది జాబితాను విడుదల చేశారు. చైర్మన్ బరిలో టిడిపి నుండి లోకేష్ గౌడ్ వైసీపీ నుండి దూదేకుల దస్తగిరి తో పాటు ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు ఉన్నారు 28 వార్డులలో 18 వ వార్డుకు 7 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు మిగిలిన వాటిలో ప్రధాన రెండు పార్టీలతో పాటు ఒకరిద్దరు స్వతంత్ర అభ్యర్థులు బరిలో ఉన్నారు ఇక పోలింగ్ సమయం దగ్గర పడుతుండడంతో అభ్యర్థుల జాబితా విడుదల కావడంతో ప్రచారం మరింత ఊపందుకునేలా కనిపిస్తుంది.

# గాయపడిన యువకుడు మృతి

**ఆలూరు, అక్టోబరు 25, ప్రభాతవార్త;**



దేవరగట్టు బన్నీ సమరంలో గాయపడి చికిత్స పొందుతున్న యువకుడు పరమేష్ ఆదివారం మృతిచెందాడు. మండలంలోని ముద్దనగేరి గ్రామానికి చెందిన పరమేష్ ఈనెల 21వ తేదీన అర్ధరాత్రి బన్నీ కర్రల సమరంలో పాల్గొన్నాడు. అక్కడ తీవ్రంగా గాయపడిన పరమేష్‌ను చికిత్స నిమిత్తం కర్నూలు ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతిచెందినట్లు మృతుడి బంధువులు తెలిపారు. ఈ ఘటనతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# ప్రమాదంలో గాయపడిన వ్యక్తి మృతి

**మద్దికెర, అక్టోబరు 25, ప్రభాతవార్త;**
మండలకేంద్రమైన మద్దికెరకు చెందిన పారా నాగేష్ కుమారుడు కేశవ్ హోసూరు గ్రామంలో మలుపు వద్ద ద్విచక్ర వాహనంలో వెళ్తుండగా ఆర్టీసీ బస్సు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆయనను పత్తికొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కోలుకోలేక ఆదివారం మృతిచెందాడు. టీడీపీ నాయకుడు గూడూరు ధనుంజయుడుతో పాటు పలువురు బాధితా కుటుంబాన్ని పరామర్శించారు. మృతి పట్ల సంతాపం తెలియజేశారు.



# బ్రెస్ట్ క్యాన్సర్‌పై.. అవగాహన ర్యాలీ

**: ముందస్తు గుర్తింపుతో మెరుగైన చికిత్స..**
**: అమీలియో హాస్పిటల్ వైద్యుల సందేశం**

**కర్నూలు, హాస్పిటల్ అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
బ్రెస్ట్ క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంపొందించి, వ్యాధిని ప్రారంభ దశలోనే గుర్తించేలా చైతన్యం కల్పించేందుకు అమీలియో హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఆసుపత్రి నుంచి రాజవిహార్ సర్కిల్ వరకు సాగిన ఈ ర్యాలీలో వైద్యులు, సిబ్బంది పాల్గొని ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కర్నూలు స్టేట్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్ సర్జికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ చైతన్య వాణి హాజరయ్యారు. మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ రేవతి, రేడియేషన్ ఆంకాలజిస్ట్ డాక్టర్ లక్ష్మి శ్రీనివాస్, అమీలియో హాస్పిటల్ అధినేత డాక్టర్ లక్ష్మి ప్రసాద్ చాపే పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ రొమ్ములో గడ్డలు, ఆకారం లేదా పరిమాణంలో మార్పులు, చనుమొన నుంచి అసాధారణ స్రావాలు, చర్మంపై గుంటలు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ప్రతి గడ్డ క్యాన్సర్ కాకపోయినా, వైద్య పరీక్షల ద్వారా నిర్ధారించుకోవడం ముఖ్యమన్నారు. ప్రారంభ దశలో క్యాన్సర్‌ను గుర్తిస్తే చికిత్స మెరుగైన ఫలితాలు ఇచ్చే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు. మహిళలు వైద్యుల సూచన మేరకు అవసరమైన పరీక్షలు చేయించుకోవాలని, ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకూడదని పేర్కొన్నారు. బ్రెస్ట్ క్యాన్సర్‌పై అపోహలను తొలగించి, ముందస్తు గుర్తింపుపై అవగాహన కల్పించడమే ర్యాలీ ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు.




# కూటమి వైపల్యాలే .. వైసీపీని గెలిపిస్తాయి



**– సూపర్‌సిక్స్ పథకాలెక్కడ ..?**
**– గూడూరు నగర పంచాయతీలో హోరెత్తిన ప్రచారాలు**

**గూడూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త ః**
గత రెండున్నర ఏళ్ల కూటమి ప్రభుత్వ వైపల్యాలే ప్రస్తుతం జరుగుతున్న గూడూరు నగర పంచాయతీ ఎన్నికల్లో వైసీపీని గెలిపిస్తాయని గూడూరు మండల వైసీపీ నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు, పి.ఎన్ అస్లాంలు ధీమావ్యక్తం చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఆదివారం గూడూరు పట్టణంలో ప్రధాన రహదారులతో పాటు ఆయా కాలనీలల్లో వైసీపీ ప్రచారాలు హోరెత్తిస్తున్నారు. నగర పంచాయతీ స్థానంకు పోటీ చేసిన వైసీపీ అభ్యర్థి ఎల్.పద్మావతితో పాటు పట్టణంలో ఉన్న 23 కౌన్సిలర్ల స్థానాలకు బరిలో దిగిన వైసీపీ అభ్యర్థులంతా ఇంటింటికి తిరిగుతూ ప్రచారాలను సాగిస్తున్నారు. ఎన్నికల్లో వైసీపీని గెలిపించాలని ఓటర్లను అభ్యరిస్తున్నారు. ఈ సందర్భంగా ఎన్నికల ప్రచారాలల్లో జనంతో వైసీపీ నాయకులు ప్రసంగించారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామిలను గాలికి వదిలేశారని వైసీపీ నాయకులు ఎల్.వెంకటేశ్వర్లు, పి.ఎన్ అస్లాంలు అన్నారు. నిరుద్యోగ బృతి, చంద్రన్న కళ్యాణమస్తు, ఉద్యోగ నియమకాలు, డిఎస్సీ అక్రమాలు, ఫిజురియం బర్సుమెంట్, చంద్రన్న ప్రమాదభీమా, ఉచిత గ్యాస్ పంపిణీ కార్యక్రమాలు ఎక్కడ కొనసాగుతున్నాయని కూటమి ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ప్రజలను మోసగించిన కూటమి ప్రభుత్వానికి నేడు జరిగే స్థానిక పోరులో ప్రజల తీర్పుతో తగిన గణపాఠం నెర్పుతారన్నారు. ఈ ఎన్నికల ప్రచారాలల్లో స్థానిక వైసీపీ నాయకులు జింకల నాగరాజు, లక్ష్మన్న, పత్తి రంగడు, కుమార్, అబీబ్ భాషా, ఖలీల్, సత్యాలు, పాముల రంగన్న, బుజుగు ప్రభాకర్, గౌండలాలు, బండల ఇబ్రహీం, షేకు, ఇటికల షేక్షావలి, మదార్, మౌలాలి, రషీద్, ఉగ్రనరసింహులు, విజయుడు, మాలగిడ్డయ్య, మద్దిలేటి, నందకిశోర్, సాధిక్ భాషా, నాసిర్ భాషలుతదితరులు పాల్గొన్నారు.



# జెడ్పిటిసి ఎంపిటిసి ఎన్నికలపై ఉత్కంఠ..!

**: ఏకగ్రీవమా.. ఎన్నికలా..**
**: పొలిటికల్ సర్కిల్లో జోరుగా చర్చ**
**: టిడిపికి 10 , వైసీపీకి 6 స్థానాలు?**
**: నేతల రహస్య మంతనాల పట్ల కార్యకర్తల్లో గందరగోళం..**

**పెద్దకడబూరు అక్టోబర్ 25 ప్రభాతవార్త :**
మండలంలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎన్నికలపై టిడిపి వైసిపి కార్యకర్తల్లో ఉత్కంఠ కొనసాగుతుంది మండలంలో ఎన్నికలు జరుగుతాయా లేక పోతే అన్ని స్థానాలు ఏకగ్రీవము అవుతాయా అనే దానిపై పొలిటికల్ సర్కిల్లో జోరుగా చర్చించుకుంటున్నారు టిడిపి వైసిపి నాయకులు చెరో కొన్ని స్థానాలు పంచుకొని రాజీ మార్గంలో వెళ్లాలని రహస్యంగా చర్చలు జరుపుతున్నట్లు ఎక్కడ ఇద్దరు ముగ్గురు కూడిన వీటి పైన చర్చించుకుంటున్నారు పెద్దకడబూరు మండలంలో 16 ఎంపీటీ స్థానాలు ఒక జడ్పిటిసి స్థానం ఉండగా వీటిలో అధికార టిడిపి పార్టీకి 10 ఎంపిటిసి స్థానాలు ఎంపీపీ పదవి , వైసిపి పార్టీకి ఆరు ఎంపిటిసి స్థానాలు ఒక జెడ్పిటిసి పదవి ఇచ్చేలా ఇరు పార్టీ నాయకులు సర్దుబాటు చేసుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి వీటిపై టిడిపి వైసిపి మండల నాయకులను ప్రభాతవార్త ప్రశ్నించగా అలాంటిది ఏమీ లేదు పోటీ జరగచ్చు అంటూ సమాధానం దాటేస్తున్నారు కానీ ఇరు పార్టీ కార్యకర్తలు మాత్రము తమ అధి నాయకులు ఏకగ్రీవం వైపే మొగ్గు చూపుతున్నారని స్థానాలు ఇచ్చిపుచ్చుకునే దాంట్లో జాప్యం జరుగుతుందని ఏకగ్రీవమే కావచ్చని కొంతమంది కార్యకర్తలు వాపోగా మరి కొంతమంది కార్యకర్తలు పోటీ ఉంటేనే మన సత్తా ఏంటో తెలుస్తుందని అనవసరంగా నాయకులు రాజీకి వెళ్తున్నారని చాలామంది కార్యకర్తలు తమ అసంతృప్తిని బహిరంగంగానే తెలియజేస్తున్నారు మేము చేసేదేముంది నామినేషన్ వేశాము అంతే పై నాయకులు ఎలా చెప్తే అలా వినాల్సిందేనని పలువురు టిడిపి వైసిపి నాయకులు వాపోతున్నారు పెద్ద కడబూరు మండలంలో ఎన్నికలు జరగడం పట్ల అటు పొలిటికల్ సర్కిల్లోనూ ఇటు అధికారుల్లో ను ఉత్కంఠ నెలకొంది ఎన్నికలు జరుగుతాయా అన్ని స్థానాలు ఏకగ్రీవం అవుతాయా అనే దానిపై ప్రభుత్వ కార్యాలయంలో కూడా చర్చ నడుస్తుంది టిడిపి వైసిపి పార్టీలకు సంబంధించి సీట్లు సర్దుబాటుపై ఎవరికి వారు పట్టు పడుతున్నట్లు తెలుస్తుంది వీటిపై తమ తమ పార్టీ కార్యకర్తల ద్వారా బయటకు లీకులు ఇవ్వడం పై గందరగోళం నెలకుంది టిడిపి వైసిపి అధి నాయకులు సీట్లు సర్దుబాటుపై పట్టు విడుపులు వీడి సర్దుకుంటారా లేక ప్రజాక్షేత్రంలో తమ పార్టీల సత్తా తేల్చుకుంటారా తెలియాలంటే మరో రెండు రోజులు వేచి చూడాల్సిందే !

# శ్రీ స్వామి అమ్మవార్లకు ఊయలసేవ

**శ్రీశైలం ప్రాజెక్టు అక్టోబర్ 25, ప్రభాతవార్త :**
పౌర్ణమి ఘడియలు ఉండడంతో శ్రీస్వామిఅమ్మవార్లకు ఊయలసేవను నిర్వహించడం జరిగింది. ప్రతి శుక్రవారం రోజు మరియు పౌర్ణమి, మూలానక్షత్రం రోజులలో ఈ ఊయలసేవ జరిపించబడింది. కాగా లక్షకుంకుమార్చన తరువాత ఈ ఊయలసేవ జరిపించబడింది.
ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా లోకకల్యాణాన్నికాంక్షిస్తూ అర్చకస్వాములు సేవా సంకల్పాన్ని పటించారు. తరువాత కార్యక్రమం నిర్విఘ్నంగా జరగాలని మహాగణపతిపూజ జరిపించబడింది.
అనంతరం ఊయలలో వేంచేబు చేయించిన శ్రీస్వామిఅమ్మవార్లకు శాస్త్రోక్తంగా షోడశోపచార పూజ జరిపించబడింది. చివరగా ఊయల సేవ నిర్వహించారు. ఊయలసేవను పురస్కరించుకుని శ్రీస్వామి అమ్మవార్లకు విశేషంగా పుష్పాలంకరణ, పుష్పార్చన జరిపించబడింది. పుష్పాలంకరణకు గాను పలుపుష్పాలు వినియోగించడం జరిగింది.



# శ్రీసూర్యనారాయణస్వామిని దర్శించుకున్న కలెక్టర్



**నందికొట్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గణియా పట్టణంలోని కోటవీధిలో ఉన్న శ్రీసూర్యనారాయణస్వామి ఆలయాన్ని సంధర్శించి స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ ప్రధాన అర్చకులు చిత్తూరు సురేష్‌కుమార్ కలెక్టర్‌కు తీర్థప్రసాదాలు అందజేశారు.

# భారీగా నాటుసారా బెల్లం ఊట ధ్వంసం



**నందికొట్కూరు, అక్టోబర్ 25, ప్రభాతవార్త:**
జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నందికొట్కూరు ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస.రామాంజనేయులు ఆధ్వర్యంలో పలు ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీ చేశారు. అలాగే పట్టణంలోని నీలి షికారి పేటలో దాడులు నిర్వహించి సారా తయారికి అక్రమంగా నిల్వ వుంచిన దాదాపు 100 లీటర్ల బెల్లం ఊటను స్వాధీనం చేసుకొని సంఘటనా స్థలంలోనే ధ్వంసం చేశారు. అనంతరం పట్టణంలోని మధ్యం దుకాణాలను తనిఖీ చేశారు. ప్రభుత్వ నిభంధనలకు అనుగుణంగా పగిద్యాల రోడ్డులోని రవి వైన్, రాజా వైన్స్ మద్యం దుకాణాల తనిఖీ అనంతరం శాంపిల్స్ సేకరించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై భాష్యం శ్రీనువాసులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

**– ఎంపీడీఓ వరలక్ష్మి**

**హాలహర్వి, అక్టోబరు 25, ప్రభాతవార్త;**
ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ వరలక్ష్మి అన్నారు. ఆదివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎన్నికల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని 12 ఎంపీటీసీ స్థానాలకు గానూ 42 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఎన్నికల విధుల్లో అధికారులు నిర్లక్ష్యం చేస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటు వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు బ్యాలెట్ పేపర్ విధానంలో జరుగుతాయని తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు తాగునీరు, అత్యవసర వైద్యసేవలు తదితర వసతులు కల్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రతిఒక్కరూ ఎన్నికల నియమావళి పాటించాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీనివాస్‌రెడ్డి, ఈఓపీఆర్డీ రామాంజనేయులు, ఏఓ సురేంద్రబాబు, పంచాయతీ కార్యదర్శులు మంజునాథ్, నిరంజన్, ఓంప్రకాష్, నరసింహా, నాగన్న తదితరులు పాల్గొన్నారు.

